www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 2 మే 2023
5
పశ్చిమ గోదావరి



ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు: కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ పి.ప్రశాంతి వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆర్‌ఐఓ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఇంటర్ ఫలితాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ప్రయివేటు జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్నదీ, లేనిదీ ప్రత్యేకంగా నియమించిన అధికారుల బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం వాటి గుర్తింపు రెన్యువల్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ కె.చంద్రశేఖర్‌బాబు, డిఐఇఒ కెవి.సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శోభారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.


భీమవరంలో ప్రదర్శన, మాట్లాడుతున్న బలరాం (ఇన్‌సెట్లో)



తణుకులో ప్రదర్శన, మాట్లాడుతున్న సీతారాం (ఇన్‌సెట్లో)

హక్కులు పరిరక్షణే లక్ష్యంగా

పోరాటాలు

అంబరాన్నంటిన మేడే సంబరాలు
వాడవాడలా అరుణపతాక రెపరెపలు
జడివానలోనూ కదంతొక్కిన కార్మిక లోకం

ప్రజాశక్తి - యంత్రాంగం

కార్మిక హక్కులను సాధించేందుకు అశువులు బాసిన నేతల స్ఫూర్తితో ప్రస్తుత ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొడతామంటూ కార్మికలోకం గర్జించింది. జిల్లాలో వాడవాడలా కార్మిక దినోత్సవం మేడే ఘనంగా జరిగింది. జడివానను సైతం లెక్క చేయకుండా కార్మికులు ఎర్రజెండాలు చేతబూని ప్రదర్శనలు సాగించారు.



తాడేపల్లిగూడెంలో ప్రదర్శన, మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు (ఇన్‌సెట్లో)

భీమవరం: జిల్లా కేంద్రం భీమవరంలో మేడే సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక కొత్త బస్టాండ్ వద్దనున్న కేశవరావు హైస్కూల్లో వేడుకల నిర్వహణకు కార్మికులు, కార్మిక సంఘాలు ఏర్పాట్లు చేయగా భారీ వర్షం కురుస్తున్నా కార్మికలోకం కదిలొచ్చిన తీరు అందరినీ అబ్బురపర్చింది. సంఘాలవారీ బ్యానర్లు ప్రదర్శిస్తూ ఆయా రంగాల కార్మికులు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. తీన్మార్ శబ్దాలు, డప్పుల వాయిద్యాల నడుమ కార్మికులు నృత్యాలు చేస్తూ హుషారుగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మెంటేవారితోటకు వెళ్లే రోడ్లో ఉన్న అండర్ టన్నెల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిఐటియు జిల్లా నాయకులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ముఖ్యఅతిథి సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ జిల్లాలో కార్మికోద్యమంలో అల్లూరి సత్యనారాయణ, మీరా వంటి ఎంతోమంది నేతలు ప్రధాన పాత్ర పోషించారన్నారు. నేడు పరిశ్రమల యాజమాన్యాలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మేడే స్ఫూర్తితో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ధరల నియంత్రణలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డివిరిచారన్నారు. ఈ దుర్మార్గపు పాలన పోవాలంటే కార్మికవర్గం మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు వేతన బకాయిలు విడుదల చేయాలన్నారు. దుకాణాలు, ఆసుపత్రుల్లో పని చేస్తున్న వారందరికీ సమగ్ర చట్టం తేవాలన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఉన్న సౌకర్యాలు కుదించిందని, కనీస వేతనాల చట్టం అమలు చేయట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు తొలగించారన్నారు. బిజెపి, వైసిపి ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని, ప్రతిపక్షంగా ఉన్న టిడిపి జనసేన సైతం ఈ విధానాలపై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని అన్నారు. కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, సామాన్యుల పక్షాన కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతూనే ఉంటారన్నారు. అనంతరం బహిరంగ సభ ప్రాంతం నుంచి వందలాదిమంది కార్మికులు కొత్త బస్టాండ్, ఇండియన్‌బ్యాంక్ రోడ్డు, ప్రకాశం చౌక్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.వైకుంఠరావు, కలిపిండి సత్యనారాయణ, కె.వెంకటేశ్వరరావు, మెడికల్ రిప్స్ నాయకులు శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, నీలాపు రాజు, వెంకటేశ్వరరావు, డి.త్రిమూర్తులు, డి.నాగు, కె.కృష్ణ, కె.కోదండ, బంగారు వరలక్ష్మి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: కార్మికుల శ్రమ లేనిదే పెట్టుబడిదారులకు సంపద లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు పట్టణాధ్యక్షులు జవ్వాది శ్రీను అధ్యక్షతన ఎన్‌కె.గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు, చట్టాలపై తీవ్రమైన దాడి చేస్తుందన్నారు. కార్మికుల చట్టాలు ఎవరో దయాదాక్షిణ్యాలతో వచ్చినవి కావని, నాడు కార్మికుల ప్రాణత్యాగాల ఫలితమని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అప్పగిస్తోందన్నారు. సభలో సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, నేతలు కరెడ్ల రామకృష్ణ, మడక రాజు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, సత్తి కోదండరామిరెడ్డి, గొర్రెల సతీష్ కుమార్, ధనాల వెంకట్రావు, నరమాల కృష్ణ, మేట్రేటి రమణ, కుంచంగి నానాజీ, పోతు శ్రీను, పులిమంతుల రమణ, చిరంజీవి మాట్లాడారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

పలుచోట్ల పతాకావిష్కరణలు

పట్టణంలో పలుచోట్ల మేడే సందర్భంగా పతాకావిష్కరణలు చేశారు. మున్సిపల్ కార్యాలయం, అపరాల మార్కెట్ జట్టు వర్కర్స్ కార్యాలయం, ఎఫ్‌ఎఫ్‌ఎఫ్ యూనియన్ ఆఫీసు, ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆఫీసుల వద్ద సిఐటియు పతాకాలను సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. పండ్ల మార్కెట్ ఆఫీసు, కూరగాయల మార్కెట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం, యార్డు అపరాలు ఆఫీసు వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఎఫ్‌సిఐ వర్కర్స్ యూనియన్, చింతపండు వర్కర్స్ యూనియన్, సర్దుడు జట్టు వర్కర్స్ యూనియన్, టింబర్ డిపో వర్కర్స్ యూనియన్, ఎరువుల జట్టు వర్కర్స్ యూనియన్, ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్, ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో పతాకాలు ఆవిష్కరించారు.

తణుకురూరల్: శ్రామికులను, శ్రమను గౌరవించని వారి పాలనలో కార్మికుల హక్కులకు రక్షణ ఉండదని వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం అన్నారు. సోమవారం స్థానిక అమరవీరుల భవనంలో జరిగిన మేడే సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీతారాం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి అంబానీ, అదాని బాగుంటే చాలని, ప్రజలు, కార్మికులు ఏమైనా పర్వాలేదు అన్నట్లుగా ఉందని విమర్శించారు. కార్మిక చట్టాలు లేకపోతే కార్మికులు మళ్లీ బానిసలుగా బతకాల్సిన పరిస్థితులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు రాయితీలు, ప్రజలపై భారాలు వేసే బిజెపి పాలనకు చరమగీతం పాడాలన్నారు. మేడే శ్రామిక సంబరాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అమరవీరుల భవనం నుండి వెంకటేశ్వర సెంటర్, ప్రభుత్వాసుపత్రి మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకూ ప్రదర్శన సాగింది. ముగింపు సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ ఈ నెల 3న విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని చేపట్టే రాస్తారోకోలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఎపి సీడ్స్ కార్మికుల ఉపాధి దెబ్బతీసిన టెండర్ రద్దు జరిగే వరకు హమాలీల పక్షాన సిఐటియు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అడ్డగర్ల అజయకుమారి, కామన మునిస్వామి, నేతలు ఎన్.ఆదినారాయణబాబు, గుబ్బల గోపి, ఎల్ఐసి ఏజెంట్స్ రాష్ట్ర నాయకులు పిఎల్.నర్సింహరావు, వాన్‌బరి యూనియన్ కార్యదర్శి వల్లూరి వెంకటేశ్వరరావు. ఐకెపి జిల్లా అధ్యక్షులు అడవి నిర్మలాదేవి, ఆర్‌పి నాయకులు భారతి, ధనలక్ష్మీ, నాగరాజు, రమణ, బాలాజీ, చిన్నారావు, సూరిబాబు, రాము, సత్యనారాయణ, మెడికల్ యూనియన్ కార్యదర్శి ఎం.రమేష్, వి.ఎ.రాజు, రామకృష్ణ, గార రంగారావు, టి.రామకృష్ణ, త్రిమూర్తులు, ఎస్.శ్రీనివాస్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడు: మోడీ మనసు నిండా కార్పొరేట్లు నిండి ఉన్నారని, ప్రజలంతా తక్షణమే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. పట్టణంలో పరిశ్రమలు, కార్మిక వాడలు, ప్రధాన కూడళ్లలో మేడే సందర్భంగా జెండావిష్కరణలు నిర్వహించారు. దుంపగడప గంగానమ్మకోడు నుండి దొరగారి చెరువుగట్టు సెంటర్ వరకు 30 కు పైగా కేంద్రాల్లో కార్మికులు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెలమపేట నుండి కూరగాయల మార్కెట్, పొట్టి శ్రీరాములు సెంటర్, సంగీత హాల్ సెంటర్, ఐ.భీమవరం రోడ్ సెంటర్ల మీదుగా సిపిఎం కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సిఐటియు పట్టణాధ్యక్షులు పెంకే అప్పారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి గోపాలన్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే పనిలో మోడీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.సత్యనారాయణ, కె.తవిటినాయుడు, బొర్రా శ్రీను, బొర్రా సత్యం, కె.ఈశ్వరరావు, పాండురంగారావు, ఎ.లక్ష్మీనారాయణమూర్తి, భీమవరపు మహంకాళి, ఎస్.రాములమ్మ, ఎస్‌కె.వలీ, డి.రవితేజ, బి.రాంబాబు, బివి.వర్మ, నల్లా శ్రీను, జి.ధనుష్, శంకర్, అప్పారావు, లింగాల బలరాం, జివి.లావణ్య, బి.కళ్యాణి పాల్గొన్నారు.

పాలకొల్లు: కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, దీనిపై కార్మికులు సమైక్యంగా పోరాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో వివిధ కార్మిక సంఘాలతో ర్యాలీ నిర్వహించారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు గుబ్బల సత్యనారాయణ, చింతపల్లి లక్ష్మి, జానకి, రెడ్డి అప్పారావు, ఇరగవరపు రాజు, శివలక్ష్మి, చల్లా సోమేశ్వరరావు, డి.రోజామణి, అరటకట్ల నారాయణమ్మ, పురుషోత్తం, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నర్సాపురం టౌన్: మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రాంతాల్లో సంఘ పతాకాలను ఆవిష్కరించారు. బజారు జట్ల యూనియన్, రిక్షా యూనియన్, ఆర్‌టిసి, అంగన్వాడీ, ఆశాలు, మున్సిపల్ వర్కర్స్, కొబ్బరి దింపు కార్మిక సంఘాలు తమ పని ప్రదేశాలు జెండాలు ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుండి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కి లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని ఖండించారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతూ రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు పొన్నాడ రాము, నాయకులు మంచిలి నీలకంఠం, పొగాకు నారాయణరావు, కోరాడ బద్రి, పొన్నాడ మల్లేష్, బి.అప్పారావు, కోడి లక్ష్మణ్ పాల్గొన్నారు.


పాలకొల్లులో..



నరసాపురంలో..



ఆకివీడులో..

ప్రభుత్వ తప్పిదాలకు అన్నదాత బలి..!

రెండు లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కళ్లాల్లోనే
వర్షాలకు తడిసి ముద్దయిన పంట
కన్నీరుమున్నీరవుతున్న రైతులు
లారీలు, సంచులు అందించకపోవడమే లోపం
లక్ష్యానికి మించి ధాన్యం కొనొద్దంటూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు
మొక్కజొన్న రైతుల పరిస్థితి అదే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ తప్పిదాలకు అన్నదాత బలిపశువుగా మారారు. సకాలంలో లారీలు, సంచులు అందించకపోవడంతో సోమవారం తెల్లవారుజామున ముంచెత్తిన వర్షానికి కళ్లాల్లోని పంటంతా తడిసి ముద్దయింది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వ్యవహరించిన తీరే దీనికి కారణమంటూ రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మాసూళ్లు చేసి వారం, పదిరోజులు గడుస్తున్నా లారీలు లేక పంటంతా కళ్లాల్లోనే ఉండిపోయింది. సరిపడా లారీలు సకాలంలో పంపాల్సిన అధికారులు అది వదిలేసి మాటలతో కాలక్షేపం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు వ్యవహరించిన తీరు కారణంగానే పండిన పంట తడిసిపోయిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. బస్తాల్లో పట్టిన ధాన్యం సైతం వర్షానికి తడిసిపోయింది. సరిపడా లారీలు రావడం లేదంటూ రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా లారీలు పంపుతున్నామంటూ అధికారులు వట్టి కబుర్లు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారు. టార్గెట్లు పూర్తయిందని చెప్పి ఇంకా రైతుల వద్ద ధాన్యం ఉండిపోయింది. టార్గెట్ పెంచాలని కిందిస్థాయి అధికారులు పదేపదే చెబుతున్నా పట్టించుకోని పరిస్థితి ఉంది. సకాలంలో లారీలు, సంచులు ఏర్పాటు చేసి ఉంటే ఇప్పటికే 75 శాతానికిపైగా ధాన్యం కొనుగోలు జరిగి ఉండేది. ప్రభుత్వం వ్యవహరించిన తీరు కారణంగా ఇప్పటికే దాదాపు 50 శాతం పంట కళ్లాల్లోనే ఉండిపోయింది. ఇప్పటికే నానా ఇబ్బందులు పడి రైతులు ధాన్యం ఆరబెట్టారు. వర్షానికి తడవడంతో మళ్లీ ఆరబెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. పొలాల్లో పంట నీరు నిలిచిపోవడంతో ధాన్యం ఆరబెట్టుకునేందుకు వీల్లేని పరిస్థితి నెలకొంది. రైతు కష్టాలకు ప్రభుత్వం, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారుల తప్పిదాలే కారణమనే అభిప్రాయం రైతుల్లో పెద్దఎత్తున వినిపిస్తోంది.

టార్గెట్‌కు మించి ధాన్యం కొనొద్దంటూ హుకుం


రెండు జిల్లాల్లోనూ టార్గెట్‌కు మించి ధాన్యం కొనుగోలు చేయొద్దంటూ కిందిస్థాయి అధికారులకు కచ్చితమైన ఆదేశాలు అందాయి. పండిన పంటలో 60 శాతం మాత్రమే టార్గెట్‌గా నిర్ణయించారు. ఏలూరులో 79 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. 3.90 లక్షల మెట్రిక్ టన్నుల పంట దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ప్రతి గింజా కొనుగోలు చేస్తామంటూ ఒకవైపు బీరాలు పలుకుతున్న ప్రభుత్వం మరోవైపు రెండు లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని మండలస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చింది. పలు రైతుభరోసా కేంద్రాల్లో ఇచ్చిన టార్గెట్ పూర్తవడంతో సంచులు ఇవ్వని పరిస్థితి నెలకొంది. కొవ్వలి, భీమడోలు, గుండుగొలను, పూళ్ల, నారాయణపురం వంటి పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. పశ్చిమలో 9.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా 6.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని టార్గెట్ నిర్ణయించారు. ఇప్పటికే చాలా రైతుభరోసా కేంద్రాల్లో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తవడంతో రైతులకు సంచులు లేవని చెబుతున్నారు. దీంతో రైతులకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రతి గింజా కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడంపై రైతుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిర్దేశించిన టార్గెట్‌కు మించి ధాన్యం కొనుగోలు చేయడం కుదరదని, మిగిలిన ధాన్యం రైతులు బహిరంగ మార్కెట్లో అమ్ముకునేలా చేయాలంటూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు అందుతున్నాయి. బహిరంగ మార్కెట్లో 75 కిలోల బస్తాకు రూ.1450 మించి ఇవ్వడం లేదు. దీంతో రైతు బస్తాపై రూ.80 వరకూ నష్టపోతున్నారు. రైతులకు మద్దతు ధర దక్కేలా చేస్తున్నట్లు చెబుతున్న ప్రభుత్వం దీన్ని ఏవిధంగా సమర్థించుకుంటుందో అర్థం కావడం లేదు. ప్రతి గింజనూ కొనుగోలు చేసేలా ప్రభుత్వం వెంటనే ఆదేశాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం చేసిన తప్పిదానికి వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట సైతం తడిసి ముద్దయింది.

వీడని వర్షం.. వెంటాడుతున్న నష్టం

ధాన్యం తడిచి రైతులు లబోదిబో - జలమయమైన పల్లపు ప్రాంతాలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలో సోమవారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ప్రధాన పిపీ రోడ్డుపైకి నీరు చేరింది. హౌసింగ్ బోర్డు, సోమేశ్వర అగ్రహారం, కొత్తపేట, బ్రాడీపేట వంటి ప్రాంతాలు జలాశయాలను తలపించాయి. పాలకొల్లు బస్టాండ్‌లోకి వర్షపు నీరు చేరింది.


ఆచంటలో నేలనంటిన వరిపైరు

పెనుమంత్ర: భారీ వర్షం, ఈదురుగాలులకు ధాన్యం తడిచిముద్దయింది. కళ్లాల్లో ఉంచిన ధాన్యపు రాశుల చుట్టూ వర్షపు నీరు చేరడంతో దాన్ని బయటికి పంపేందుకు రైతులు నానాతంటాలు పడ్డారు. పొలమూరు, పెనుమంత్ర, మాముడూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు, గరువు, మల్లిపూడి, జుత్తిగ, ఆలమూరు, భట్లమగుటూరు, ఓడూరు, నెలమూరు, వెలగలేరు, మార్టేరుతోపాటు పలు గ్రామాల్లో తెల్లవారుజాము నుంచి వర్షం కురిసింది.

కాళ్ల: అకాల వర్షాలకు ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం నుంచి వాతావరణం మేఘావృతం కావడంతో రొయ్యల చెరువుల్లో ఆక్సిజన్ సమస్య ఏర్పడింది. దీనికితోడు సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆక్సిజన్ కొరత ఏర్పడి వనామి రొయ్యలు చనిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. చెరువుల్లో ఏరియేటర్లు నిరంతరాయంగా తిరుగుతున్నా భారీ వర్షం వల్ల నష్టం తప్పదని చెబుతున్నారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చెరువులో మేత తక్కువగా వేయాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సిహెచ్.రాంబాబు సూచించారు. ఆయిల్ ఇంజిన్లతో నీటిని రీసైక్లింగ్ చేయాలన్నారు.

ఆచంట: అకాల వర్షం రైతులను నిండా ముంచింది. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎకరాకు ఐదు నుంచి ఆరు బస్తాల వరకు ధాన్యం దిగుబడి కోల్పోయామని, తాజా వర్షాలతో ధాన్యానికి ధర దక్కని పరిస్థితి ఉందని పలువురు రైతులు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున వర్షంతోపాటు ఈదురుగాలులు వీచాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఆచంట, కొడమంచిలి, పెనుమంచిలి, వల్లూరు, ఆచంట వేమవరం తదితర గ్రామాల్లో సు మారు 500 ఎకరాల్లో వరిపైరు నేలనంటింది.

పాలకొల్లు రూరల్: రూరల్ మండలంలో దగ్గులూరు తదితర గ్రామాల్లో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు.

ఉండి: భారీ వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో చినపుల్లేరు గ్రామానికి చెందిన కౌలు రైతు బొర్రా సువర్ణరాజు లబోదిబోమంటున్నారు. తాను ఐదెకరాలు కౌలుకు చేస్తున్నానని, సుమారు 250 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చిందని చెప్పారు. ఆదివారమే కోత మిషన్ ద్వారా పంట కోశానని, ధాన్యం గట్టుకు చేర్చడానికి సరిహద్దు రైతు దారి ఇవ్వకపోవడంతో చేలోనే ఆరబెట్టానని చెప్పారు. సోమవారం గట్టుకు చేర్చుదామనుకున్నానని, తెల్లవారుజామున కురిసిన వర్షంతో ధాన్యం మొత్తం తడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టార్పాలిన్ల పంపిణీలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అవసరమైన గోనె సంచులు అందించడంలోనూ విఫలమయ్యారని అన్నారు. తనను ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయాడు.


పాలకొల్లు బస్టాండులో నీళ్లు

మొగల్తూరు: తెల్లవారుజాము నుండి కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచిపోయింది. మొగల్తూరు గాంధీబొమ్మ సెంటర్, సత్తెమ్మ గుడి వీధి, పడమటిపాలెం తదితర ప్రాంతాల్లో రోడ్లు కాల్వలను తలపించాయి. వరి పనలు చేలల్లోనే ఉండటంతో తడిసి ముద్దయ్యాయి. దీంతో ధాన్యం గింజలు రాలిపోతాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కూరగాయల పంటలకూ వర్షం నష్టదాయకమని చెబుతున్నారు.

పోడూరు: అకాలవర్షం రైతు కంట కన్నీరు మిగిల్చింది. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

వరి కోతలు రెండు రోజులు వాయిదా వేయండి
జెసి రామ్‌సుందర్‌రెడ్డి

భీమవరం: రానున్న మూడు రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలను రెండు రోజులు వాయిదా వేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి కోరారు. స్థానిక కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. జిల్లాలో 2.13 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా వివిధ మండలాల్లో పంట కోత దశకు చేరుకుందన్నారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు మండలాల్లో 90 శాతం కోతలు పూర్తయ్యాయని, మిగిలిన మండలాల్లో 50 శాతం కోతలు పూర్తయ్యాయని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కోతలు వాయిదా వేసుకోవాలని, గాలుల కారణంగా వరిపైరు పడిపోయిన పొలాల్లో మడులుగా విభజించి పైకి లేపి కట్టలుగా కట్టుకోవాలని సూచించారు.

విద్యారంగంలో అగ్రగామిగా తాడేపల్లిగూడెం

డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఒకప్పుడు వాణిజ్య కేంద్రంగా గుర్తింపు పొందిన తాడేపల్లిగూడెం నేడు విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిందని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక నిట్ ఎదురుగా రూ.7.65 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాన్ని సోమవారం జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నాటి సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సహకారంతో ఎడ్యుకేషనల్ హబ్‌గా గుర్తింపు సాధించిందన్నారు. 2004లో తాను ఎయూ క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇలా ప్రముఖ విద్యాసంస్థలను వైఎస్ తాడేపల్లిగూడెం పట్టణానికి ఇచ్చారన్నారు. వీటికి నిట్ తోడవ్వడంతో తాడేపల్లిగూడెం విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. త్వరలోనే మరిన్ని పాలిటెక్నిక్ కోర్సులను ప్రవేశపెడతామని, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను కూడా నెలకొల్పేందుకు సంబంధిత మంత్రితో మాట్లాడతానని చెప్పారు. అన్ని రంగాల్లోనూ తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలబెడతానన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఉద్యోగావసరాలకు అనుగుణంగా చదువుతోపాటు నైపుణ్యాన్ని పెంచేవిధంగా ప్రభుత్వం కోర్సులను ప్రవేశపెట్టిందని, క్రమశిక్షణతో కష్టపడి చదవడం విజయ సోపానానికి ఏకైక మార్గమని అన్నారు. ఆర్‌డిఒ దాసిరాజు, జెడ్‌పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపిపి పి.శేషులత, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డి.ఫణీంద్ర ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య ఎయు ఆర్‌జెడి జె.సత్యనారాయణమూర్తి, వైసిపి నాయకులు కొట్టు విశాల్, కొలుకులూరి ధర్మరాజు, గుండుబోగులు నాగు పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనంలోని వివిధ విభాగాలను మంత్రి కొట్టు సత్యనారాయణ, కలెక్టర్ ప్రశాంతి, జెడ్‌పిటిసి, ఎంపిపి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగావకాశాలు పొందిన విద్యార్థులకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.


భవనాన్ని ప్రారంభిస్తున్న కొట్టు

సుందరయ్యకు నివాళి

తణుకురూరల్: పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆయనకు నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ప్రతాప్, గుబ్బల గోపి, గార రంగారావు పూలమాలలతో జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, రామకృష్ణ పాల్గొన్నారు.

సూడాన్ నుండి సురక్షితంగా శ్రీరాజ రాజేష్

నరసాపురం టౌన్: సూడాన్‌లో కొంతకాలంగా నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా వివిధ ఉద్యోగాల రీత్యా సూడాన్‌లో నివాసం ఉంటున్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా సూడాన్‌లోని జైలులో ఉద్యోగరీత్యా నివాసం ఉంటున్న పశ్చిమగోదావరి జిల్లా నరసాపురానికి చెందిన కొండూరి శ్రీరాజ రాజేష్‌ను భారతప్రభుత్వం సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చింది. సూడాన్ నుంచి ఏప్రిల్ 30న ఢిల్లీకి చేరుకున్న రాజేష్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సోమవారం నరసాపురంలోని స్వగృహానికి చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అనుక్షణం అధికారులను అప్రమత్తం చేస్తూ ఒక బృందాన్ని విజయవాడకు పంపారు. కలెక్టర్ సూచనల మేరకు అధికారులు రాజేష్‌ను సురక్షితంగా నరసాపురం చేర్చారు. సూడాన్ నుండి స్వదేశానికి సురక్షితంగా చేరుకోవడానికి చర్యలు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అధికారులకు రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

స్పందనలో అర్జీలను పరిష్కరించాలి : సబ్‌కలెక్టర్

నరసాపురం టౌన్: స్పందనలో అర్జీలను వెంటనే పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడారు. తాము పండించిన పంటలో బస్తాలో 10 కేజీల వరకూ మిల్లుల యజమానులు తరుగు తీసి తీరని అన్యాయం చేస్తున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. నల్లికిక్ డ్రెయిన్ ఆక్రమణలు గుర్తించాలని కేపీ.పాలెం ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు ఫిర్యాదు చేవారు. కొడుకులు పట్టించుకోవడం లేదని వృద్ధులు ఫర్యాదు చేసింది. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

చిరుధాన్యాల అల్పాహారం అభినందనీయం

భీమవరం : జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన ఫిర్యాదుదారులతో పాటు వెంట వచ్చిన సహాయకులకు చిరు ధాన్యాలతో అల్పాహారం అందించడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సూచన మేరకు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చిరు ధాన్యాలతో తయారు చేసిన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని సోమవారం జెసి ప్రారంభించారు. దీంట్లో భాగంగా సోమవారం రాగి ఇడ్లీ, సామెల పొంగలి, మజ్జిగ అల్పాహారంలో భాగంగా అందజేశారు. ప్రతి సోమవారమూ స్పందన ఫిర్యాదుదారులు, వారి సహాయకులు సుమారు 250 మందికి అల్పాహారం అందజేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్‌కు జెసి సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.కృష్ణవేణి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ ఎంఎస్‌వి శివరామ భద్రిరాజు, కోశాధికారి కె.తిరుపతిరాజు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎఒ వై.దుర్గాకిషోర్ పాల్గొన్నారు.

సిబ్బంది లక్ష్యాలను పూర్తి చేయాలి

పాలకొల్లు రూరల్: లంకలకోడేరు పిహెచ్‌సిని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ వి.వరప్రసాద్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రోగ్రామ్‌పై ఇచ్చిన లక్ష్యాలను సిబ్బంది ఎప్పటికప్పుడు పూర్తిచేసేలా చూడాలని డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్, డాక్టర్ నవ్యజీవన్‌కు తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో జరిగే ఫ్యామిలీ డాక్టర్‌లో గర్భిణులు, బాలింతలు, షుగర్, బిపి, తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని సూచించారు. అనంతరం ఆగర్రులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించి డాక్టర్ లీనా సుప్రియకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో గుడాల హరిబాబు, కె.ప్రభాకర్, కెబికె.రమేష్ రెడ్డి, పి.ఎలిజబెత్ పాల్గొన్నారు.

కాళ్ల : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యతివ్వాలని వైద్య అధికారిని డాక్టర్ గోవర్ధని తెలిపారు. జువ్వలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సుబ్బలక్ష్మి, ఎఎన్ఎంలు ఎ.భవాని, ఎం.స్వాతి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

భీమవరం రూరల్: కొవ్వాడ అన్నవరం గ్రామంలోని తూర్పుకాపుల పేటలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నూతన కమ్యూనిటీ హాల్‌ను విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, బివి.రాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ కెవి. విష్ణురాజు సోమవారం ప్రారంభించారు. ఈ భవనాన్ని కెవి.విష్ణురాజు తన సొంత సొమ్ము రూ. పది లక్షలతో నిర్మించారు. ఈ సందర్భంగా రాజును గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివి.ఎస్ సూర్య నారాయణరాజు (బుజ్జి), వి.బలరామరాజు, నారాయణరాజు, పి.నీలకంఠం మాస్టర్, కోటరాము, యు.సుబ్బరాజు మాస్టారు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

పాలకొల్లు: పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో ఆంధ్రా మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్ తన తల్లిదండ్రులు జీజియా, గాంధీ చౌదరి జ్ఞాపకార్థం రూ.3 లక్షలతో ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ సోమవారం ఆసుపత్రిలో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చలసానిని సబ్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభాకర్, మాజీ ఎంఎల్ఎ బాబ్జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు కబడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తాడేపల్లిగూడెం: సీజనల్ వ్యాధులను ముందస్తు ప్రణాళిక ద్వారా అరికట్టొచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్‌యూనిట్ అధికారి వై.లక్ష్మణరావు తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరమైనా ఆరోగ్య సర్వే బృందాలకు తెలియజేయాలన్నారు. ప్రాథమిక పరీక్షలు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో చేయించుకోవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు, ఆశాలు, ఆరోగ్య సహాయకులు కాంతారావు, రామకృష్ణ, ప్రసాద్ బాబు, సాయి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలి

పెనుగొండ: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులపై వేధింపులు ఆపాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం నాయకుడు ఎం.ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో జి.నాగార్జున అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ధాంతం, ములపర్రు, చినమల్లం గ్రామాల్లో కార్మికులపై ఇటీవల వేధింపులు బాగా పెరిగాయన్నారు. వేతనాలు పెంచమంటే ఇచ్చిన దాంతో పని చేయండి లేకపోతే మానేయండి అంటున్నారని తెలిపారు. చినమల్లం, దేవ గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు మూడేళ్లుగా వేతనాల పెంపుదల లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ములపర్రు పంచాయతీలో కార్మికులకు రూ.13,000 వేతనం ఇస్తుండగా ఆ గ్రామ సర్పంచి భర్త అధికారం చలాయిస్తూ వేతనం రూ.10 వేలకు తగ్గిస్తామని బెదిరిస్తున్నాడని తెలిపారు. సిద్ధాంతంలో పురుషులకు రూ.10,600, మహిళా కార్మికులకు రూ.9000 ఇస్తూ వివక్ష చూపుతున్నారని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తామరాడ, దొంగరావిపాలెం, నడిపూడి, మునముర్రు, కార్మికులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్టు

తణుకు: లారీ డ్రైవర్ హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలను పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి యు.రవి ప్రకాష్ వివరాలు వెల్లడించారు. 2022 ఆగస్టు 12న తణుకు నుంచి కలకత్తాకు కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న లారీని పదిమంది కలిసి అపహరించి తణుకు మండలం తేతలి చెందిన కడలి వెంకటేశ్వరావును హత్య చేశారు. దీనిపై నరసాపురం డిఎస్‌పి కె.రవి మనోహర్ చారి పర్యవేక్షణలో తణుకు టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ, ఎస్ఐ కె.శ్రీనివాసరావు సిబ్బంది కలిసి ముద్దాయిలు విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం తగరపువలస గ్రామానికి చెందిన చందక గణేష్, రాజీవ్ గృహకల్ప కాలనీ మురికివలస చెందిన తంగేటి బుల్లయ్య, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలానికి చెందిన నిమ్మక సింహాచలంను అరెస్టు చేసినట్లు తెలిపారు. లారీతో పాటు నిందితుల వద్ద మూడు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని కోర్టులు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు. కేసు ఛేధించడంలో సహకరించిన సిఐ సత్యనారాయణ, పట్టణ ఎస్ఐ శ్రీనివాస్, ఎఎస్ఐ బి.పోలయ్యను అభినందించారు.


కాళ్లలో..


పెంటపాడులో..


ఉండిలో..


గణపవరంలో..

వాడవాడలా మేడే వేడుకలు

జోరువానలో ప్రదర్శనలు, సభలు

జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలు కార్మిక సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జోరు వానలో సైతం కార్మికులు ప్రదర్శనలు నిర్వహించారు. నేతలు జెండా ఆవిష్కరణలు చేసి బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరవాసరం పంట కాలువ వద్ద సిఐటియు నాయకులు కొత్తల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. పంట కాలువ నుండి తూర్పు చెరువు సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. నవుడూరులో సిఐటియు, కొణితివాడ, ఉత్తరపాలెంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, యండమూరి సుబ్బారావు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, రెడ్డి రామారావు, గొట్టుముక్కల శ్యాంబాబు, రైస్‌మిల్ కార్యకులు పాల్గొన్నారు.

పెంటపాడు : మండలంలో జోరు వానలో కూడా కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం రైల్వే గూడ్స్ షెడ్ వద్ద సత్తి కోదండరామిరెడ్డి, పోలీస్ ఐలాండ్ వద్ద చిర్ల పుల్లారెడ్డి, ఉల్లిపాయలు మార్కెట్ వద్ద చల్ల చంద్రరావు, మెయిన్ రోడ్డు వద్ద సిరపరుపు రంగారావు జెండాలను ఆవిష్కరించారు. తాళ్లముదురుపాడు వద్ద తేతలి నాగిరెడ్డి, పెంటపాడు ప్రజా సంఘాల కార్యాలయం వద్ద చింతకాయల బాబూరావు, గాంధీబొమ్మ సెంటర్ వద్ద అల్లు సుబ్బారావు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద బంకురు నాగేశ్వరరావు, అలంపురంలో లంకలపల్లి అప్పారావు, రాచర్ల గ్రామంలో కోట నాగేంద్ర, దర్శిపర్రులో ఏపూరి శ్రీను పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముదునూరులో వడ్డీ సత్యనారాయణ, బుల్లి రాజు, యానాలపల్లిలో మరపట్ల దానయ్య, పరిమళ్లలో గొర్రెల అన్నవరం, పడమర విప్పర్రులో ఫైలి శివకేశవ, పనసల సత్యనారాయణ, జట్లపాలెంలో తదితర గ్రామాల్లో జెండాను ఆవిష్కరించారు. బహిరంగ సభ జరిగింది. ఈ సభకు సిఐటియు మండల అధ్యక్షురాలు జె.శ్యామలకుమారి అధ్యక్షత వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిపిఎం పెంటపాడు మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, నాయకులు బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లగా విభజించి యజమానులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో వందలది మంది కార్మికులు పాల్గొన్నారు.

గణపవరం : మోడీ విధానాల నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక కర్షకులపై ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. మేడే సందర్భంగా సిఐటియు కార్యాలయంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సభకు ఎమ్‌డి హసీనాబేగం అధ్యక్షత వహించారు. సిఐటియు నాయకులు ఎం.పెంటారావు. బి.రామకోటి. రైతు సంఘం నాయకులు, దండు రామలింగరాజు, కౌలురైతు సంఘం జిల్లా నాయకులు పి.నరసింహమూర్తి మాట్లాడారు. అనంతరం గణపవరం, సరిపల్లిలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, కౌలు రైతు, సిఐటియు, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. గణపవరంలో రైతు సంఘం నాయకులు దండు రామలింగరాజు, అప్పన్నపేటలో ఎం.పెంటారావు, కేశవరంలో పి.నరసింహమూర్తి, వెంకట్రాజపురంలో గుత్తుల శ్రీను, కోమర్రులో కోడూరి నాగవిష్ణు, జల్లికాకినాడలో కేతా శ్రీను, కాశిపాడులో మెంటే సూర్యారావు, నరాలశెట్టి రామకృష్ణ, బి.ఎర్రినాయుడు జెండాను ఆవిష్కరించారు.

పెనుమంట్ర : మేడే వేడుకలు మార్టేరు అగ్రికల్చర్ ఫారం కార్మికులు, అంగన్‌వాడీ, రిక్షా, ఆటో కార్మికులు మార్టేరు హెచ్‌పి గ్యాస్ ఆధ్వర్యంలో వర్షంలో కూడా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు, కార్మికులు నూక రత్నం, లక్ష్మి, మని, నాగలక్ష్మి, జగదీష్, నాగరాజు పాల్గొన్నారు. బ్రాహ్మణ చెరువు సెంటర్లో సిఐటియు మండల కార్యదర్శి కోడె శ్రీనివాస్‌ప్రసాద్, సిఐటియు సీనియర్ నాయకులు ఆకుల హరేరామ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ జెండాను ఆవిష్కరించారు. పొలమూరులో మేడే వేడుకలు నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు కేతా పద్మజ మాట్లాడారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్ కార్మికులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, పెయింటింగ్ వర్కర్స్, డివైఎఫ్ఐ నాయకులు, బిల్డింగ్ వర్కర్స్, సిపిఎం పొలమూరు శాఖా సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

ఆచంట : కార్మికుల హక్కులు చట్టాలను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని సిపిఎం మాజీ శాసనసభ్యులు దిగుపాటి రాజగోపాల్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నుంచి కచేరీ సెంటర్ వరకూ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షురాలు వైట్ల ఉషారాణి అధ్యక్షత వహించారు. కచేరి సెంటర్లో నిర్వహించిన భహిరంగ సభలో రాజగోపాల్ మాట్లాడారు. ఆచంట కచేరీ సెంటర్లో ఏర్పాటు చేసిన కోలాట భజన పలువురిని ఆకర్షించింది. ఈ వేడుకల్లో సిఐటియు, భవనిర్మాణ కార్మికులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే సిఐటియు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, నాయకులు ఎస్‌విఎన్.శర్మ, సిర్రా నరసింహమూర్తి, తోటపల్లి సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, కేతా నాగాంజనేయులు, బొర్రా ధర్మారావు, కుసుమే జయరాజు, సిర్రా విఘ్నేశ్వరుడు, గుత్తుల శ్రీదేవి పాల్గొన్నారు.

ఆచంట, ఆచంట వేమవరం, కొడమంచిలి, కోడేరు, పెదమల్లం, పెనుమంచిలి, వల్లూరు, అయోధ్యలంక గ్రామాల్లో 31 సెంటర్లలో సిపిఎం జెండాను ఎగరవేశారు. పీడిత ప్రజల కోసం పోరాటాలు చేసి అసువులు బాసిన ప్రేరేప మృత్యుంజయుడు, తాళ్ల బసవ మల్లయ్య, రైతు సమస్యలపై పోరాడిన దిగుపాటి ప్రకాశరావు స్తూపాల వద్ద నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సిర్రా నరసింహమూర్తి, ఎస్‌విఎన్ శర్మ, వద్దిపర్తి అంజిబాబు, మచ్చ సుబ్బారావు, టి.బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, సిర్రా విఘ్నేశ్వరుడు, కె.రాఘవులు, గుత్తుల రంగారావు, వాస రామ్మోహన్‌రావు, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

కాళ్ల : కార్మిక లేబర్ కోడ్లు రద్దు చేయాలని శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళ్యాణి సిఐటియు జెండాను ఆవిష్కరించి


మొగల్తూరులో


పాలకోడేరులో..


భీమవరం రూరల్‌లో..


పెనుగొండలో..


పెనుమంట్రలో..


తణుకు రూరల్..


ఆచంటలో..


తాడేపల్లిగూడెం రూరల్‌లో..


వీరవాసరంలో..


పాలకొల్లులో..

మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, వృత్తిదారుల విధానాలను విమర్శించారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గొర్ల రామకృష్ణ, మండా సూరిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఉండి మాజీ ఎంపిపి వేటుకూరి వెంకట శివరామరాజు, అంగన్వాడీ నాయకులు దావులూరి మార్తమ్మ, రూన్సీ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రెడ్డి దేవి, పైడితల్లి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణ, పి.మధు పాల్గొన్నారు.

పాలకొల్లు : మేడే సందర్భంగా గాంధీ బొమ్మల సెంటర్లోని పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన రెగ్యులర్‌గా వేసుకునే పసుపు చొక్కాపై ఎర్ర కండువా వేసుకుని కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్లాట్ రిక్షా కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎఎంసిలో బహిరంగ సభ నిర్వహించి కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

అత్తిలి : మేడే సందర్భంగా అత్తిలిలో సిపిఎం, సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొట్ట అప్పారావు, మాండ్రు మాక సురేష్, సిఐటియు నాయకులు కె.ధర్మేంద్ర, ఎన్.రమేష్, ఈపి శ్రీనివాస్, బాలం సత్యనారాయణ, పి.సత్యనారాయణ, వెంకటలక్ష్మి, శారద, మాధవి పాల్గొన్నారు.

పెనుగొండ : పెనుగొండ గ్రామ పంచాయతీ వద్ద మేడే సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కేతా గోపాలన్ మాట్లాడుతూ మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అన్నారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ పాదుషా, నీలాపు ఆదినారాయణ, గెద్దాడ శ్రీను, మాదాసు నాగేశ్వరరావు, మహేంద్రవరపు వెంకటేష్ పాల్గొన్నారు.

పాలకోడేరు : మండలంలో వేండ్ర, పాలకోడేరు, మోగల్లు, కుముదవల్లి, విస్సాకోడేరు, పెన్నాడ, శృంగవృక్షంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్‌రాయ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పాలిమెట్ల లారెన్స్ కుమారి, కార్యదర్శి వైఎస్ఎన్ మూర్తి, డి.మరియమ్మ, బొక్కా శ్రీను, సిహెచ్ భారతి, ఎం.ప్రమీల, రాధిక పాల్గొన్నారు. మండలంలోని శృంగవృక్షం, పెన్నాడ, మోగల్లు, వేండ్ర, కుముదవల్లి, పాలకోడేరులో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో శేషవు అశ్రియ్య, నాయకులు గోపాల్ రాజు, సుబ్బారావు, కె.వెంకన్న, రంగ, వెంకటస్వామి జి.మరియమ్మ, నాగమ్మ, రామారావు పాల్గొన్నారు. మండలంలోని మోగల్లు, పెన్నాడ, పాలకోడేరు, శృంగవృక్షం, విస్సాకోడేరు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అశ్రియ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

భీమవరం రూరల్ : మేడే స్ఫూర్తితో విశాఖ ఉక్కు ప్రయివేటుకరణకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వెంప, తోకతిప్ప, దెయ్యాలతిప్ప, గూట్లపాడు, శ్రీరాంపురం, కొత్త పూసలమూరు గ్రామాల్లో సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో తోటి శుభకరరావు, బొడ్డు లక్ష్మీపతి, టి.నాగేశ్వరరావు, వాటాల పెద్దిరాజు, పొన్నమండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండి : మేడే స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి క్రాంతి బాబు అన్నారు. మండలంలో కార్మికులందరూ మేడే సంబరాలు జరుపుకున్నారు. సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి క్రాంతి బాబు, సిఐటియు జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్, సిఐటియు మండల కార్యదర్శి కొట్టాడ వెంకటేశ్వరరావు సిపిఎం స్తూపం వద్ద సిరికి రాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మెయిన్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి బాబు మాట్లాడారు. యండగండిలో రైతు సంఘం నాయకులు కిలారి తవిటి నాయుడు, చెరుకువాడలో నిమ్మితి కిషోర్, పాందువ్వలో కెవిపిఎస్ నాయకులు మాదాసి గోపి ఆధ్వర్యంలో సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీరవల్లి మాధవరావు, చీరాల శేషు, కింతాడ రమేష్, బి.సత్తిబాబు, వి.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్వర్లు, అన్నవరం, ఎం.రాము, ఎం.నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, కాల్వ ఏసు పాల్గొన్నారు.

ఉండి గణపవరం రోడ్డులోని విద్యుత్ కార్యాలయం ప్రాంగణంలో సిఐటియు స్తూపాన్ని సిఐటియు అనుబంధ సంస్థ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఆవిష్కరించి సిఐటియు పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్, యూనియన్ డిస్కం అధ్యక్షులు జె.శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి కొట్టాడ వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో రీజనల్ ప్రెసిడెంట్ బర్రె రాముడు, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఫజులుద్దీన్, భీమవరం డివిజన్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

తణుకురూరల్ : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు అన్నారు. మేడే సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో 8, 9 వార్డుల్లో, మినీ బైపాస్ రోడ్డులో ఉన్న భగత్‌సింగ్ సెంటర్లో పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, తిరునాధం వెంకటేశ్వరరావు, ఎర్ర మల్లికార్జునరావు, విశ్వనాధం సుబ్బారావు, దున్నే నాగేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, కె.వీరభద్రరావు, అర్జున్ పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులో మేడే వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం సిఐటియు పతాకాలను యడ్ల చిట్టిబాబు, కొత్త విజయకుమార్, కొత్తపల్లి నాగరాజు, జి.పెద్దింట్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శన చేశారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమాల్లో బజారు జట్టు, పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడీ, ఆశాలు పాల్గొన్నారు.

పోడూరు : మేడే సందర్భంగా స్థానిక మార్కెట్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన భహిరంగ సభకు సిఐటియు అధ్యక్షులు బురాబత్తుల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిల్లి ప్రసాద్ మాట్లాడారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు పీతల రాజమణి, ఆశా మండల అధ్యక్షురాలు పి.శ్రీదేవి, పిల్లి సాయిలక్ష్మి, సిఐటియు కార్యదర్శి బెల్లని ప్రకాష్‌రావు, గ్రామ పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని నవాబుపాలెం, జగన్నాధపురం, మాధవరం, ఇటుకుల గుంట, బంగారుగూడెం, నీలాద్రిపురం గ్రామాల్లో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాల్పూరు సత్యనారాయణ, పురిటిగడ్డ జయమ్మ, మల్లులు పరమేశ, గాడి నాయుడు, తానేటి మంగ పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు బంగారుగూడెం, వీరంపాలెం, కొమ్ముగూడెం, గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆమంచి సత్యనారాయణ కొమ్ముగూడెంలో, ఏరియా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు పూరెళ్ల కష్ణ సకినాల అచ్చయ్య బంగారుగూడెం, వీరంపాలెంలో జెండాను ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు దేవదాస్ శ్యాం ప్రసాద్, పెనుగొండ శ్రీనివాస్, పోలిపో అరుణ్, జలూరి చంద్రబాబు పాల్గొన్నారు. నెక్కంటి క్రాంతికుమార్, ఆరేటి మృత్యుంజయరావు మాట్లాడారు.

నరసాపురం టౌన్ : కార్మికుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ మాట్లాడారు.